తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
31 డిసెంబర్ 2025
పేజీలు : 10
Follow :





## నడిగడ్డ అక్రమ సంపదలో...

# నీకెంతా.. నాకెంతా.. ?

## • ముందు వరుసలో పాత్రికేయులు

**గద్వాల టౌన్ డిసెంబర్30 జనంసాక్షి**

తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ ఉద్యమ స్వరూపానికి ఊపిరి ఊదింది. అటువంటి ప్రాంతంలో నీళ్లు నిధులు నియమాలకు సై అని ఉద్యమానికి నడిగడ్డ నడుం బిగించింది. కానీ నాటి నుండి నేటి వరకు నడిగడ్డ ప్రాంతంలో నాయకులు అధికారులు అక్రమ ఆదాయం కొరకు వాడుకుంటున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ ప్రాంత దోపిడీకి మేము సైతం అని మీడియా మాధ్యమాల ప్రతినిధుల ముసుగేసుకుని తమదైన శైలిలో తుంగభద్ర నుంచి ఇసుకను అల్లంపూర్ బ్యాక్ వాటర్‌లో అలవి వలలతో చేపలు పట్టే వారి నుంచి క్యాట్ ఫిష్ పెంచే వారి నుంచి పిడిఎస్‌ను అక్రమంగా సరఫరా చేసే వారి నుంచి మామూలు ఏర్పాటు చేసుకుని మీడియా మాధ్యమాలలో పెద్దమనుషులుగా చెలమనవుతున్న నేపథ్యంలో వీరికి అధికార గణం తోడవడంతో వీరి ఆగడాలకు హద్దే లేకుండా పోయింది. యదేచ్ఛగా తుంగభద్ర నుంచి మహానగరానికి టిప్పర్లతో పట్టపగలే ఇసుకను అక్రమంగా సరఫరా చేస్తున్నారంటే ఫోర్త్ ఫీల్లర్ అని చెప్పుకునే మీడియా మాధ్యమాలలోని మేక వన్నె పుల్లులు ఏ స్థాయికి చేరుకున్నారో ఇటె అర్థమైపోతుంది. వీరికి అధికార గలం పార్టీల నాయకుల అండదండలతో వంద పాడటం నీకింతా నాకింతా అనే పద్ధతులకు పంపకాలు చేసుకొని యదేచ్ఛగా అక్రమ సంపాదనకు ఒడి కడుతున్నారు. ప్రజా సంఘాలు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు మిగతా 10లో..





# భూములు పోతే మా బ్రతుకులు ఆవిరవుతాయి



**- పాలమూరు-రంగారెడ్డి ఉండగా..**
**- గొల్లపల్లి - చీర్కపల్లి రిజర్వాయర్ ఎందుకు?**
**- మా భూములను వదులుకోమని రైతులు ధర్నా**
**- గొల్లపల్లి, చీర్కపల్లి గ్రామాల రైతుల మహా ధర్నా**

**రేవల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి)**

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాకముందే కొత్తగా ప్రతిపాదించిన గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై స్థానిక రైతులు తీవ్రమైన అసహనం వ్యక్తం చేస్తున్నారు. గొల్ల పెల్లి చీర్కపల్లి రైతులను ఆగం చేసి రిజర్వాయర్ నిర్మించాలన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆలోచనను విరమించుకోవాలని ఇరు గ్రామాల ప్రజలు వ్యతిరేక పోరాటం చేస్తున్నారు. మా గ్రామాల ప్రజలు అభివృద్ధికి అడ్డం కాదని అభివృద్ధి చేసే పనులు మాత్రమే చేయాలని పాల మూరు రంగారెడ్డి ఏదుల రిజర్వాయర్ను పూర్తి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్ప టికే సాగునీటి ప్రాజెక్టుల పేరుతో వేలాది ఎకరా లు కోల్పోయామని, ఇప్పుడు కొత్త రిజర్వాయర్ పేరుతో తమ మిగిలిన భూములను కూడా లాక్కుంటే తాము ఎలా బ్రతకాలని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ రిజర్వాయర్ నిర్మా ణానికి వ్యతిరేకంగా గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వా యర్ వ్యతిరేక అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వ ర్యంలో భారీ ధర్నాకు పిలుపునిచ్చారు. పాల మూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీటి అవస రాలు తీరుతున్నప్పుడు, మళ్ళీ వేల ఎకరాల సాగు భూమిని ముంచేసే ఈ రిజర్వాయర్ అవసరం ఏముందని మిగతా 10లో..

# పెండింగ్ బిల్లుల విడుదలలో జాప్యం



**డిసెంబర్ బిల్లులు ఇంకా విడుదల చేయని ప్రభుత్వం**
**రూ.10 వేల కోట్లకు చేరిన పెండింగ్ బకాయిలు**
**ఉద్యోగ సంఘాల ఆందోళన**

**హుస్నాబాద్ డిసెంబర్ 30 జనం సాక్షి:**
రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఉద్యోగ సంఘాలు ఆందో ళన వ్యక్తం చేస్తున్నాయి. నవంబర్ నెలకు సం బంధించి రూ.707.30 కోట్లను ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ, డిసెంబర్ నెలకు సంబంధించిన బిల్లులు నేటి వరకు విడుదల కాలేదని ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ నెల ముగింపుకు వచ్చేసినా నిధులు విడుదల కాకపోవడంతో ఉద్యోగుల్లో అసంతృప్తి పెరుగుతోంది. ముఖ్యంగా గత కొన్నేళ్లుగా గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్‌లు, అడ్వాన్సులకు సంబంధిం చిన బిల్లులు పేరుకుపోయి మొత్తం పెండింగ్ బకాయిలు దాదాపు రూ.10 వేల కోట్లకు చేరినట్లు ఉద్యోగ సంఘాలు వెల్లడించాయి. ఈ పరిస్థితికి నిరసనగా జూన్ నెలలో ఆందో ళనకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలను శాంతింపజేయడానికి ప్రతి నెలా రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తామని ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది. తొలిసారి జూన్ నెలా ఖరులో రూ.183 కోట్లు విడుదల చేయగా, ఆ తర్వాత ఆగస్టు నెల నుంచి ప్రతి నెల రూ.700 కోట్ల చొప్పున విడుదల చేస్తూ వస్తోంది. అయితే డిసెంబర్ నెలకు సంబం ధించి ఇప్పటి వరకు నిధులు విడుదల చేయకపోవడంపై మిగతా 10లో..

# జిల్లాలో యూరియా కొరత లేదు

– జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్



**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 30(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లాలో రైతులకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉందని, కొరత ఉన్నట్లు వస్తున్న వార్తల్లో వా స్తవం లేదని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పలుచోట్ల రైతులు యూరియా కోసం బారులు తీరి ఇబ్బందులు పడుతు న్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. రైతులు ప్రస్తుత పంటకు కావాల్సినంత యూరియా తీసుకోవచ్చని, కొరత వస్తుందేమోనని మిగతా 10లో..

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి):**
తెలంగాణ గణిత ఫోరం మెదక్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 21 మండలాలలో మండల స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయిలో గణిత టాలెంట్ టెస్ట్ స్థానిక సాయి బాలాజీ గార్డెన్స్ నందు మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరై మాట్లాడుతూ చిన్నప్పుడు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ నందు అప్పటి హైదరాబాద్ కలెక్టర్ చేతుల మీదుగా గణిత టాలెంట్ టెస్ట్ నందు బహుమతి అందుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ విద్యార్థులు కూడా గణితంతో పాటు అన్ని విషయాల్లో ప్రావీణ్యం సంపాదించాలని, మిగతా 10లో..

# బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలి

**పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కఠిన చర్యలు**

**ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**







మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి ): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అధికారులను ఆదేశించారు. ఆపరేషన్ స్మైల్-12 కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ శాఖల సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రమాదకరమైన ప్రాంతాల్లో పని చేస్తున్న పిల్లలను, తప్పిపోయిన పిల్లలను గుర్తించి రక్షించడం, వారికి పునరావాసం కల్పించడం, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, వ్యాపార సముదాయాల్లో ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి, పిల్లలను పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టుబడిన పిల్లలను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించాలని, తల్లిదండ్రులకు అవసరమైన కౌన్సెలింగ్ అందించాలని, అనాథ పిల్లలను కేర్ హోమ్‌లకు తరలించే ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 1098 కు సమాచారం ఇవ్వాలని, లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు.ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం ప్రతి ఏటా జనవరి 1 నుండి జనవరి 31 వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ప్రణాళికను ఇప్పటికే సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పరిశ్రమలు, హోటళ్లు, వ్యాపార సముదాయాలు, గోదాములు, ఇటుక బట్టీలు, మెకానిక్ షాపులు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్. మహేందర్, ఆర్డీఓ జయచంద్ర రెడ్డి, జిల్లా డీడబ్ల్యూఓ హైమావతి, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుండి ఉప్పలయ్య, లేబర్ డిపార్ట్‌మెంట్ డీసీపీవో సత్యేంద్ర ప్రసాద్, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2025లో పేట జిల్లాలో శాంతి భద్రతలు భేష్

**నేరాల నియంత్రణ, శాంతియుత ఎన్నికలు, మహిళలు, బాలికల రక్షణలో జిల్లా పోలీసుల సమర్థత పనితీరు**

**నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట జిల్లా బ్యూరో డిసెంబర్ 30(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో 2025లో శాంతి భద్రతలు,ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 2025 సంవత్సర వార్షిక నివేదికను పత్రిక సమా వేశం ఏర్పాటు చేసి వివరించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా కొత్తగ ఫిబ్రవరి 17,2019 న ఏర్పడింది అని జిల్లాలో ఒక సబ్ డివిజన్, నాలుగు సర్కిల్ పోలీస్ స్టేషన్లు, 12 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన శాంతి భద్రతలు, నేరల నియంత్రణ మహిళలు బాలికల భద్రత రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాల నియంత్రణలో సాధించిన ముఖ్యమైన విజయాలను వివరించారు. ఈ సంవత్సరం జిల్లా పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా రోజువారి విధులతో పాటు ప్రకృతి విపత్తుల సమయంలో కూడా ప్రజలకు నిరంతరం సేవలందించారు అని అన్నారు. గత ఏడాది కన్నా ప్రస్తుత సంవత్సరంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిం దని అందులో హత్యలు, దోపిడీలు, దొంగత నాలు, మహిళలపై దాడులు, చైన్ స్నాచింగ్ లు మొదలగు నేరాలు తగ్గాయని ఎస్పీ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ఏర్పాటుచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలను ప్రశాంతంగా నిస్పక్షపాతంగా నిర్వహించడం జరిగింది అని తెలిపారు. 2024 -2025కి గాను మొత్తం రిపోర్టెడ్ కేసులు 10.5 శాతం పెరిగింది అని (గ్రేవ్) తీవ్రమైన నేరాలు 22శాతం తగ్గాయన్నారు.కిడ్నప్ కేసులు 4శాతం పెరిగాయి. రేప్,పోక్సో మహిళా పై జరిగే నేరాలు 12.5 శాతం తగ్గిందని. క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ 4శాతం తగ్గిందని,చైల్డ్ మ్యారేజ్ 40శాతం తగ్గిందని వివరించారు.సి ఇ ఐ అర్ అప్లికేషన్ ద్వారా పోలీస్ టీమ్స్ ట్రాక్ చేసి 236 మొబైల్,వాటి విలువ 35.34 లక్షలు రికవరీ చేసి ఇవ్వడం జరిగింది తెలిపారు. యువతను డ్రగ్స్ గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు యువతతో మమేకం అవుతూ జిల్లాలో 30 టీం లతో స్పోర్ట్స్ మీ నిర్వహించడం జరిగిందని, యువత క్రీడల వైపు మొగ్గు చూపుతే ఇతర అలవాట్లకు దూరం అవుతారని తెలిపారు. జిల్లా పరిధిలో సైబర్ నేరాల నియంత్రణ కోసం ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం తోపాటు సైబర్ నేరాలకు గురైన వారిని జిల్లా డి4 సి టీమ్ ద్వారా కేసులు నమోదు చేసి వాటిని పరిష్కరించి బ్యాంకుల ద్వారా డబ్బులను రిఫండ్ చేయించడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాలు ముందస్తు అవగాహనతోనే చాలా మటుకు నివారించవచ్చని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే గోల్డెన్ అవార్‌లో 1930 కంప్లైంట్ చేయాలని తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల ధన మన ప్రాణ రక్షణ కోసం నిరంతరం పనిచేస్తుందని, 2026 నూతన సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని ఆశిస్తూ స్నేహపూర్వక పోలీస్ విధానాన్ని ఆలంబిస్తూ నారాయణపేట జిల్లా పోలీసు బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పారదర్శకంగా పనిచేస్తూ ప్రజల రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తా మని తెలుపుతూ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరఫున ఎస్పీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## స్వదేశీ సంస్కృతిని కాపాడుదాం : విహెచ్‌పి

**నారాయణపేట డిసెంబర్ 30(జనం సాక్షి):** జనవరి1 పేరుతో విదేశీ సంస్కృతిని విడనాడి స్వదేశీ సంస్కృతిని కాపాడుకుందాం అని విహెచ్‌పి జిల్లా అధ్యక్షులు బందిగి సురేష్ రాంబాబు, జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్,పట్టణ అధ్యక్షుడు మురళీ భత్తడ్, కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్ ఒక ప్రకటనలో కోరారు. నూతన సంవత్సరం అంటూ తాగి మన ఆరోగ్యాన్ని నాశనం చేసు కొని రోడ్లపై తిరుగుతూ ప్రాణాల మీదకు తెచ్చుకోకండని విజ్ఞప్తి చేశారు. విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సనాతన ధర్మంలో ఉగాది కొత్త సంవత్సరం అని జనవరి 1 కాదని అన్నారు.



## ఆహార విక్రయశాలలపై పర్యవేక్షణ పెంచాలి

**- జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 30 (జనం సాక్షి) :** ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఆహార పదార్థాలు విక్రయించే హోటల్స్,ఇతర కేంద్రాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు పర్యవేక్షణ పెంచాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటిదాకా మొత్తం 1278 ఆహార విక్రయశాలలు సంబంధిత శాఖలో రిజిస్ట్రేషన్ చేసుకోగా,కొత్తగా ఏర్పాటు చేసిన ఆహార విక్రయ కేంద్రాలపై కూడా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ప్రతి నెల 25 హోటల్స్ లో మాత్రమే ఫుడ్ శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపుతున్నారని, వీటి సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.కల్తీ ఆహారం తయారు చేసిన హోటల్స్‌పై 2022 నుంచి ఇప్పటిదాకా 26 కేసులు నమోదయి, రూ.1.50 లక్షలు జరిమానా విధించారన్నారు. పెద్ద హోటల్స్ తో పాటు మెస్లు, తోపుడు బండ్లు, బేకరీలు, ఇతర విధానాల్లో ఆహార పదార్థాలను విక్రయించే వారందరిపై నిఘా పెంచాలని,ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే కాక తరచు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జనవరి మొదటి వారంలో ఎంపిక చేసిన కొన్ని సంక్షేమ వసతి గృహాల్లో ఆహారంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ కేంద్రాల ఆహార శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించాలన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలోగా వీటి శాంపిల్స్ ఫలితాల నివేదికను తమకు అందజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారి కరుణాకర్, విద్యా,సంక్షేమ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు కాలువలో పడి వ్యక్తి మృతి



**శ్రీరంగాపూర్ డిసెంబర్ 30 జనం సాక్షి** శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన అమర్ చింత గణేష్ తండ్రి ఈశ్వరయ్య వయసు 32 సంవత్సరాలు కులము చాకలి గణేష్ అనే వ్యక్తి నిన్న తేదీ 29 12.25 రోజు సాయంకాలం నాలుగు గంటల సమయంలో శ్రీరంగాపూర్ ఊరు బయట గల కాలువలో బట్టలు ఉతుక్కుంటూ ఉండగా ప్రమాదవశాత్తు కాలుజారి అట్టి కాలువలో పడి కొట్టుకుపోయాడు. ఈరోజు ఉదయం అందాగా ఎనిమిది గంటల 30 నిమిషాల సమయంలో అతను చనిపోయిన మృతదేహం కొంత దూరంలో అదే కాలంలో గుర్తించారు. ఇతనికి వివాహము అయి తొమ్మిది సంవత్సరాలు అవుతుంది ఇద్దరు పిల్లలు కలరు అతని తండ్రి అయిన చాకలి ఈశ్వరయ్య గారి ఫిర్యాదు మేరకు శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఇట్టి మృతదేహానికి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తము తరలించడం జరిగినది.

## హరిజన వాడాలో అంగన్ వాడి కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలి



**ఖిల్లా ఘనపురం, 30,డిసెంబర్( జనం సాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక హరిజనవాడ కాలనీలో అంగన్ వాడి కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలని మంగళవారం మండల పరిషత్ కార్యా లయంలో కార్యాలయ ఇంచార్జ్‌కు కాలనీ వాసులు వినతి పత్రం ద్వారా తెలిపారు. అనంతరం కాలనీ వాసి గుద్దేటి శేఖర్ మాట్లాడుతూ హన్ పహాడ్ హరిజన వడ కాలనిలోలలో దాదాపు 300 కుటుంబాలు ఉంటాయని చిన్న పిల్లల సంఖ్య కూడా ఎక్కు వగా ఉందని ప్రస్తుత అంగన్ని వడి కేంద్రనికి వెళ్ళంలంటే మా కాలానికి చాలా దూరంగా కేంద్రం ఉందని చిన్న పిల్లలను తీసుక వెళ్లి రావడానికి ఇబ్బందిగా మారింది కావున సంబంధిత అధికారులు స్పందించి మా హరిజన వాడాలో నూతన అంగన్ వాడి కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లగాళ్ల అశోక్,గుద్దేటి చెన్నయ్య, బాధగాని యాదయ్య, బదుగాని శేషయ్య, మ్యాతారి చిన్నకేశవులు, బదుగాని చెన్నయ్య,మల్లగాళ్ల మన్నెం,చిన్న పీరు శేఖర్, చిన్నపిరు శివ కుమార్ పాల్గొన్నారు.

## త్వరలో వనపర్తి నియోజక వర్గ నూతన రజక సంఘం కమిటీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తాం

**రజక సంఘం జిల్లా నాయకులు విజయ్**

**ఖిల్లా ఘనపురం, 30,డిసెంబర్ (జనం సాక్షి):** ఖిల్లా ఘనపురం అతి త్వరలోనే వనపర్తి నియోజక వర్గ కమిటీని ఏర్పాటు చెయ్యను న్నామని రజక సంఘం జిల్లా నాయకులు విజయ్ మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ రాష్ట్ర రజక సంఘం నాయకులు, వనపర్తి జిల్లా కమిటీ సహకారంతో నియోజకవర్గ నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని పెద్దమందడి, ఘనపురం, పెబ్బేరు వనపర్తి, ఎదుల, రేవల్లి, శ్రీరంగాపురం గోపాలపేట, మండల ల రజక సంఘం నాయకులు పెద్దలు యువకులు పాల్గొనాలని త్వరలోనే ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి నియోజక వర్గ నూతన కమిటీ కార్యవర్గన్ని ఏర్పాటుకు తేదీని ప్రకటిస్తామని తెలిపారు.



## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం



**చేర్యాల డిసెంబర్ 30 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన భూమిగారి లక్ష్మి చాలా రోజుల నుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందినారు. మృతురాలి భర్త మల్లేష్ డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్నారు. మృతురాలికి ఒక కుమార్తె ఉంది. స్థానిక జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, ముస్త్యాల బాలనర్సయ్య, శివగారి అంజయ్య, భూమిగారి రత్నం, భూమిగారి రాజేందర్, ఏర్పుల మహేష్, భూమిగారి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## పరిమితులు దాటితే కఠిన చర్యలు : ఎస్సై

**కోహెడ డిసెంబర్ 30 (జనం సాక్షి):** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ మంగళవారం ఒక ప్రకటనలో మం డల ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి సామాన్య ప్రజలకు ఇబ్బం దులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రోడ్లపై కేకులు కట్ చేయకూడదు. అలాగే డీజే లు పెట్టకూడదు వేడుకలను కుటుంబ సమేతంగా ఇళ్లలోనే సంతోషంగా నిర్వహించుకోవాలని సూచించారు. తల్లిద ండ్రులు తమ పిల్లలను అనవసరంగా బయటకు పంపి ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. మండల ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## పశువులకు ఆరోగ్య సంరక్షణ

**- సర్పంచ్ దాసరి వెంకటమ్మ**


**మాగనూర్ డిసెంబర్ 30 (జనం సాక్షి)**

పశువులకు ఆరోగ్య సంరక్షణ ముఖ్యమని సర్పంచ్ దాసరి వెంకటమ్మ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నేరడగం గ్రామంలో మండల పశు వైద్య సిబ్బందితో కలసి సర్పంచ్ దాసరి వెంకటమ్మ గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ గొర్రెలకు మేకల పెంపకదారులు మూగజీవులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు నట్టల నివారణ మందులు వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి రాజా.వార్డు సభ్యులు ప్రకాష్,గుడిసె నర్సింహా, వాకిటి వెంకటేష్, వెంకటేష్, గొర్రెల పెంపకదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## తెలంగాణా రాష్ట్ర పంచాయతీ సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులుగా శివగోని పెంటగౌడ్

**తూప్రాన్ డిసెంబర్ 30 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచ్‌ల సంఘం ఎన్నికలు మంగళవారం ఉదయం హైదరాబాద్, పంజగుట్టలో జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులుగా మనోహరాబాద్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, లింగారెడ్డిపేట గ్రామ సర్పంచ్ శివగొని పెంటాగౌడ్‌ను నియమిస్తూ కన్వీనర్ ఎస్.భీమన్న యాదవ్ ప్రకటించి నియామక పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర పంచాయతీ సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులుగా భాధ్యతలను సర్పంచ్ సంక్షేమమునకు క్రమశిక్షణతో నిభంధనలకు లోబడి పని చేస్తానని ఈ సందర్భంగా పెంటాగౌడ్ తోపాటు రాష్ట్ర అధ్యక్షులుగా నాగర్ కర్నూల్ జిల్లా కొడంగల్ నియోజక వర్గంకు చెందిన కే.ఆశాదీపు రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంటాగౌడ్ మాట్లాడుతూ హక్కులు, అధికారాలు సాధనకై సర్పంచ్లు ఉద్యమించక తప్పదు! అని అన్నారు. ఉపసర్పంచ్ కు జాయింట్ చెక్ పవర్ వెంటనే రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. 73,74 రాజ్యాంగ సవరణలు ప్రకారం 29 అంశాలు



పంచాయితీలకు బదలాయించాలి అని అన్నారు. పంచాయితీలను స్థానికప్రభుత్వాలుగా గుర్తించాలి అని అన్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన 2134 గ్రామపంచాయితీలకు ప్రభుత్వం ప్రకటించిన నజరానాను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో వీధి దీపములు, మంచినీటి పథకములకు విద్యుత్ ఛార్జీలు ప్రభుత్వమే భరించాలనీ అన్నారు. సర్పంచ్‌లకు గౌరవ వేతనం రూ.6 వేల నుండి రూ.20 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఖాళీ వున్న గ్రామ పంచాయితీలలో కార్యదర్శులను నియమిచాలన్నారు. పనిచేసే కారోబార్, పారిశుధ్య కార్మికులు, యితర సిబ్బందికి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలన్నారు. సర్పంచ్ గా ఎన్నికై ఎన్నో ఆశలతో, ఆశయాలతో, ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో ప్రజాభిమానం పొందాలన్న మా ఆశ ప్రతి ఒక్కరికి నిరాశగానే వున్నది. మనల్ని నమ్మి మనకు ఓటేసిన ప్రజలకు వారికిచ్చిన వాగ్దానాలు నేర వేర్చడానికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరారు. తన కు రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు గా నియామకం కావడానికి సహకరించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## వార్డుల వారీగా ఓటరు జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి):** జిల్లాలోని మున్సిపల్ మున్సిపాలిటీల పరిధిలో గల వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్ తో జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక అధికారులతో వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై సంబంధిత విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా స్పష్టంగా రూపొందించాలని తెలిపారు. వార్డులలో నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు మంచి ప్రాంతాలను గుర్తించాలన్నారు. వార్డుల వారీగా తుది ఓటరు జాబితాలతో పాటు పోలింగ్ కేంద్రాలను కూడా ఖరారు చేసి జనవరి 10న ప్రకటించాలని ,ఆ ఆదేశాల్లో స్పష్టం చేసిందన్నారు. ఈ నెల 30న మున్సిపాలిటీల వారీగా వివరాలు సరిచూసుకోవాలని, 31వ తేదీన వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. జనవరి 1న పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాల ముసాయిదా ప్రకటిం చాలని స్పష్టం చేశారు. 5వ తేదీన మున్సిపల్ కమిషనర్లు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, 6వ తేదీన జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని వివరించారు. 10వ తేదీన పోలింగ్ స్టేషన్ల వారీగా ఫైనల్ ఓటర్ల జాబితాలు ప్రకటించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నియోజకవర్గ మున్సిపల్ కమిషనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తాం

**– వంటావార్పుతో కాటన్ మిల్ కార్మికుల సమ్మె**
**– కార్మికులకు మద్దతు పలికిన వివిధ పార్టీల నేతలు**

**ఊర్కొండ డిసెంబర్ 30, (జనం సాక్షి)** కార్మికుల న్యాయమైన హామీలు నెరవేర్చి వరకు సమ్మె సాగుతుందని కార్మికులు తెలిపారు. ఊరు కొండ మండలంలోని ఊరుకొండ పేట శివారులో గల సూర్యలత స్పిన్నింగ్ మిల్ లో కార్మికుల కష్టానికి తగిన వేతనం ఇవ్వడం లేదని.. కార్మికులు శనివారం సాయంత్రం నుండి కాటన్ మిల్ ముందూ చేపట్టిన సమ్మె మంగళ వారం సైతం యధావిధిగా కొనసాగింది. ఈ సందర్భంగా కాటన్ మిల్లులో పనిచేసే కార్మికులు వేతనాలు పెంచాలని, స్పిన్నింగ్ మిల్ కార్మికులకు పని భారం తగ్గించాలని, సూపర్వైజర్లు, ఇన్చార్జీలు మహిళా కార్మికుల పట్ల అసభ్యంగా మాట్లాడడం ప్రవర్తించడం మానేయాలని.. మహిళలకు మహిళ సూపర్వైజర్లనే నియమించాలని, మినరల్ వాటర్ కు ఒక్కో కార్మికుల దగ్గర 50 రూపాయల చొప్పున వసూలు చేయడం నిలిపివేయాలని, కాటన్ మిల్లులో మూత్రశాలలు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేవని, ప్రతి కార్మికుడికి పని భారం తగ్గించాలని కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికుల ధర్నాకు పెద్ద ఎత్తున వివిధ పార్టీల నాయకులు పాల్గొని పూర్తి మద్దతు తెలిపారు. కార్మికుల డిమాండ్లను యాజమాన్యానికి వివరించే ందుకు కార్మికులకు మరియు యాజమాన్యానికి వారధిగా నిలబడి చర్చలు కొనసాగించిన ఫలితం లేకపోయింది. సమ్మె యధావిధిగా కొనసాగు తుంది. కాటన్ మిల్లులో యూనియన్ ఏర్పాటు చేయకపోవడం వల్లే ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని.. తక్షణమే యాజమాన్యం స్పందించి యూనియన్ ఏర్పాటు చేయాలని కార్మికులందరూ డిమాండ్ చేశారు. ధర్నా స్థలానికి చేరుకున్న కాటన్ మిల్ సిబ్బంది.. జనరల్ మేనేజర్ రమణారెడ్డి, పిఓ రామానుజన్ రెడ్డిలు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు సమయం పడుతుందని.. కార్మికులకు రావాల్సిన పెంచిన వేతనాలు జనవరి 15నుండి వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్మికులు స్పందిస్తూ తమ సమస్యలకు పూర్తి పరిష్కారం సత్వరమే చేయాలని.. లేని పక్షంలో సమ్మె యదావిధిగా కొనసాగుతుందని తేల్చి చెప్పారు. సమ్మె జరుగుతున్న మిల్ ఆవరణలో ఏలాంటి సంఘటనలు జరగకుండా కల్వకుర్తి సీఐ నాగార్జున ఆధ్వర్యంలో ఊర్కొండ పోలీస్ స్టేషన్





సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్యాణ్ నాయక్,ఐ ఎన్ టి యు సి యూనియన్ ప్రెసిడెంట్, సర్పంచ్ జర్పులావత్ రమేష్ నాయక్, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు మణికంఠ, మాజీ సర్పంచులు రాజయ్య , ఆంజనేయులు , లక్ష్మారెడ్డి, కార్మికుల సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు






**తూప్రాన్ డిసెంబర్ 30( జనం సాక్షి):**
వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని జరుపుకొని తూప్రాన్ లోని గీతా మందిలో, కూర్మ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు జరిగాయి. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రామాలయం సమీపంలో అతి పురాతనమైన ఉత్తర ద్వారా కూర్మనాలసింహస్వామి దేవాలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. పురోహితులు అహెూబిలం ప్రవీణ్ అహెూబిలం హరి ప్రసాద్ యాదగిరి స్వామి నిర్వాహకులు కంటయపాలెం వేణుగోపాల్, శ్రీ చూర్ణం విద్యాసాగర్, పేర్ల మధుసూదన్, డాక్టర్ ప్రదీప్ సింహ, శ్రీధర్, సురేష్ రాము పాల్గొన్నారు..

**దర్శించుకున్న ప్రముఖులు :** తూప్రాన్ ఎస్సై యాదగిరి మాజీ కౌన్సిలర్లు మామిడి వెంకటేష్, శ్రీశైలం గౌడ్, పల్లెర్ల బాలేష్ గుప్తా, గడప దేవేందర్, కమ్మరి శ్రీధర్, మాలే సంతోష్ గుప్తా, చితిమిళ్ల అనిల్ కుమార్, సుభాష్ రెడ్డి, బిజెపి నాయకులు తాటి విట్టల్ మహేష్ గౌడ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

**వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం**

**గద్వాల టౌన్ డిసెంబర్30 జనంసాక్షి**
గద్వాల పట్టణంలోనీ కోట నందు వెలసిన శ్రీ భూ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయం,బురద పేట నందు శ్రీ గోదా రంగనాథ స్వామి ఆలయాలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులు బారులు తీరారు.ముక్కోటి దేవతలు దిగివచ్చే వైకుంఠ ఏకాదశి రోజున శ్రీ మహా విష్ణువును దర్శించుకుంటే కోటి రెట్ల పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం.ఉత్తర ముఖ ద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించి గోవింద నామ స్మరణతో భగవంతుని దర్శించు కుని నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ విచారణ కర్త ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.





**గుడేబల్లూర్ స్వామి ఆలయంలో**

**కృష్ణ, డిసెంబర్ 30 (జనం సాక్షి )**:కృష్ణ మండలం గుడే బల్లూర్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా భక్తులు అశేష సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలతో నిర్వహించారు.

**గోవింద నామస్వరం తో భక్తులు ప్రత్యేక పూజ లు**



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 30 (జనం సాక్షి)**
వైకుంఠ ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని బైపాస్‌లో ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వైకుంటపురం ఆలయంలో భక్తులు దైవదర్శనానికి పొద్దున నుండి భారీగా లైన్లో వేచి ఉండి దర్శనం చేసుకు న్నారు. దైవదర్శనానికి వచ్చిన భక్తుల కోసం వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**భారీ పోలీసు బందోబస్తు :** వైకుంఠపురం వెంకటేశ్వర స్వామి ఆలయం నీకు వచ్చిన భక్తుల కోసం ప్రత్యేక లైన్లను ఏర్పాటు చేసి దైవదర్శనానికి సులువుగా ఉండే విధంగా ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యం కల్పించారు,

**అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమైన ధనుర్మాసం**



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 30 :** చేర్యాల పట్టణంలోని అతి పురాతన ఆలయం శ్రీ వేణుగోపాలస్వామి దేవాల యంలో ధనుర్మాసం శ్రీ వ్రతం గోదా దేవి ఆండాలు పండుగ అశేష భక్తుల పూజాదికాలతో మంగళవారం మధ్యాహ్నం వైభవంగా ప్రారంభం అయింది. ప్రధాన అర్చకులు శేశాచార్యులు, రాజు స్వామి లు ఉదయం ప్రభాత సేవ పంచామృత అభిషేకం గోదా తిరుప్పావై పాశురము గోదా అష్టోత్తరం గోత్ర నామార్చన మొదలైన వైదిక కార్యక్రమాలతో రాజు స్వామి ప్రవచన రూపంలో భక్తులకు పాశురం వివరించడం జరిగింది. 30వ తేదీ నాడు ముక్కోటి ఉత్తర ద్వారా దర్శనం 7 గంటలకు ఉంటుందని భక్తులు స్వామి వారిని దర్శించుకుని తరించాలని అర్చకులు అన్నారు. నెల రోజులు కొనసాగే ప్రారంభ కార్యక్రమంలో సరోజని, పద్మ, లక్ష్మి, అనూరాధ, విష్ణు చారి, నాగలక్ష్మి, కళావతి, ధనలక్ష్మి, హారిన, ఆండాళ్, సరస్వతి, భార్గవి, సనిత మొదలైన సుమారు 160 మంది భక్తులు పాల్గొన్నారు.

**గైగుండు వెంకటేశ్వర్ల స్వామి సన్నిధిలో ప్రముఖులు**

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 30 :**
ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా చేర్యాల మండలంలో కొత్త దొమ్మాట-ఆకునూరు గ్రామాల



మధ్యలో ప్రసిద్ధిగాంచిన (గైగుండు) వెంకటేశ్వర స్వామి వెంకటేశ్వర స్వామిని మంగళవారం యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, దొమ్మాట సర్పంచ్ పర్వతం ఎల్లమ్మ- చంద్రయ్య లు ఉత్తరదార దర్శనం చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషితో దేవాదాయ శాఖ నిధులు టెంపుల్ కు తీసుకొచ్చి కాంగ్రెస్ హయాంలోనే ప్రత్యేకమైన నిధులు తీసుకొస్తామని అన్నారు. ఏకాదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకున్నాన్నారు. దర్శించుకున్న వారిలో ఆకునూరు మాజీ ఎంపీటీసీ పల్లె కనకయ్య , శనిగరం రమేష్, నాగమల్ల పవన్, పందిళ్ళ సురేష్,పోలోజు నరేందర్, శనిగరం నరేందర్, రణం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**రామ్ నగర్ టీ రామ్ మందిర్‌లో**

**వైకుంఠ ఏకాదశి సందర్భంగా సీతా రామ లక్ష్మణుల శావా ఊరేగింపు లో పాల్గొన్న జగ్గారెడ్డి**



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 30 (జనం సాక్షి)**
వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రామ్ నగర్ రామ్ మంధిర్‌లో గరత్మంతుడు పై ఆసీనులైన సీతా రామ లక్ష్మణులను శావాపై ఊరేగింపు కార్యక్రమం నిర్వ హించారు. కొన్ని దశాబ్దాలుగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీసీతా రామ లక్ష్మణుల ఊరేగింపు కార్యక్ర మం నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది. గరత్మం తుడి పై ఆసీనులైన లక్ష్మణ సహిత శ్రీ సీతా రామ చంద్రుల దేవతా మూర్తుల ఊరేగింపులో జగ్గారెడ్డి తో పాటుగా పెద్ద ఎత్తున భక్తులు భజన లు చేస్తూ, పాటలు పాడుతూ పాల్గొన్నారు. జగ్గారెడ్డి స్వయంగా భజన పాటలు పాడుతూ ఊరేగింపు లో పాల్గొన్నారు. రామ్ మందిర్ నుండి మొదలుకొని భవాని మందిర్ మీదుగా సంగారెడ్డి పట్టణంలో శావా తో ఊరేగింపు నిర్వహిం చారు. ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ లో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా దర్శనం ఏర్పాటు చేశారు. రామ్ మందిర్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు**

**దేవాలయాలలో పోటెత్తిన భక్తజనం**

**అల్లాదుర్గం డిసెంబర్ 30 (జనంసాక్షి)**
వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని మండలంలోని అల్లాదుర్గం, గడి పెద్దాపూర్, వెంకటేశ్వర ఆల యాలలో భక్తుల గోవింద నామస్మరణతో మార్మోగాయి. ఉదయం





నుండి మండల కేంద్రమైన అల్లా దుర్గంలోని పురాతన ప్రసిద్ధిగాంచిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ప్రవీణ్ శర్మ వేదమంత్రోత్సవాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఉత్తర ద్వారా దర్శనం ద్వారా వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఎంతో పవిత్ర దినమైన ఏకాదశి పురస్కరించుకొని భక్తులు ఉపవాస దీక్షలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేషారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, సీనియర్ నాయకులు సుభాష్ రావు, దుర్గా రెడ్డి, సుధాకర్ గుప్తా, బచ్చు రమేష్, ప్రసాద్, సాయిలు గౌడ్, తో పాటు ప్రముఖులు, వందలాది మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

**వైభావంగా వైకుంఠ ఏకాదశి పూజలు**

**సంగారెడ్డి, డిసెంబర్ 30 (జనం సాక్షి)**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా పఠాన్ చెరువు నియోజకవర్గంలోని బీరంగూడ శ్రీ వెంకటేశ్వరా స్వామి ఆలయంలో భక్తులు ప్రతేక పూజలు నిర్వహించడం జరిగింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ దంపతులు ఆలయంలోని శ్రీ వెంకటేశ్వర స్వామికి ఆలయ వ్యవస్థాపకులు ఆనంద్ మోహన్ తో కలిసి అదెల్లి రవీందర్ దంపతులు పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము 4 గంటల నుంచి భక్తులు బారులు తీరారు.





**వనపర్తి ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా ముక్కోటి ఏకాదశి శ్రీ శ్రీ రంగనాయక స్వామిని సన్నిధిలో**

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 30 జనం సాక్షి**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉదయము శ్రీ శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి శ్రీ శ్రీదేవి భూదేవి సమ్మెతంగా శ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి కుటుంబ సమేతంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి యొక్క ఆశీస్సులు శ్రీరంగాపూర్ మండలం ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరము ఆలయ అర్చకులు ఆశీర్వాదము అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ డిసిసిబి అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు రాము యాదవ్, శ్రీరంగాపూర్ సర్పంచ్ యం. మద్దిలేటి యాదవ్, బంగారీ రవి, మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి యాదవ్,, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## బీజేపీ సర్పంచ్‌లకు సన్మానం

**మక్తల్, డిసెంబర్ 30 (జనంసాక్షి)** నర్వ మండలంలో వారం రోజులక్రితం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ తరపున గెలుపొందిన సర్పంచ్ లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నటువంటి బీజేపీ కార్యకర్తలకు నర్వలోని తన ఫార్మ్ హౌస్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులుగా, ఉపసర్పంచులుగా, వార్డు సభ్యులుగా గెలుపొందిన బీజేపీ నాయకులు ఆయా గ్రామాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీని బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అజిత సింహారెడ్డి, జిల్లా నాయకులు లలితా వెంకట్ రెడ్డి, కుర్వ సత్యం, లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు డాక్టర్ వెంకటేశ్వర్ రావు, సంధ్యా ఆంజనేయులు, శ్రీధర్ శెట్టి, బీజేపీ పదాదికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడు యూరియా అందుబాటులో ఉంది

**– మండల వ్యవసాయ అధికారి కోర్ర రమేష్ నాయక్**

**ఉప్పునుంతల జనం సాక్షి :** మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులకు సరిపడు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి కోర్ర రమేష్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో యూరియా కొరత ఏమాత్రం లేదని రైతులు గమనించాలని వారన్నారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు, అనధికార విక్రయాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. రైతులు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగో లు చేయాలని, అనవసరంగా నిల్వ చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా యూరియాను ఉపయోగించు కోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.



## సర్పంచ్ కమలాకర్ యాదవ్‌ను సన్మానించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 30:** ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకుడు జనగామ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ జాలపల్లి సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందంతో మంగళవారం రోజు గాంధీ భవన్‌లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి,రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్,యువజన రాష్ట్ర యువజన నాయకులు కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ తన చిన్నతనం నుండి యువజన విభాగంలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ భారీ ఓటింగుతో జనగామ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికై పార్టీకి శక్తివంచన లేకుండా నిరంతరం శ్రమిస్తూ పార్టీ ఉన్నతికి దోహదపడుతున్నాట్టు తెలిపారు. ఇంతకు మునుపు బిఆర్ఎస్ ప్రభంజనంలో కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థిగా తన భార్యను భారీ మెజార్టీతో గెలిపించుకున్న సంఘటన గుర్తు చేశారు.తన మండలంలో కాంగ్రెస్ జడ్పీటీసీ అభ్యర్థి గెలుపులో ధనవంతు పాత్ర వహించానని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.



# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి

**వనపర్తి బ్యూరో డిసెంబర్ 30 జనంసాక్షి**

గోపాల్ పేట్ మండలం కేంద్రం కి చెందిన మంగ దొడ్డి నాగన్న అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి,చెందిన పసుపుల ఈశ్వర్ మరణించారు.వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ జేసి నివాళి అర్పించారు. గోపాల్ పేట్ మండలం కేంద్రాని కి చెందిన వేపచెట్టు రామ చంద్రయ్య మరణించారు.



విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్, మండల పార్టీ అధ్యక్షుడు బాలరాజు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రైతు బంధు అధ్యక్షుడు తిరుపతి యాదవ్, రాజేశ్ గౌడ్, మన్యం నాయక్, ఎద్దుల గోపాల్, పసుపులగోపాల్ ,రాజు వర్డ్ మెంబెర్ బాలచంద్రయ్య, వెంకన్న, లాలూ అరవింద్, కర్రోళ్ల బాలరాజు ,గాజుల శ్రీనివాసులు, ధ్యారా పోగు నాగరాజు, కొంకలి అశోక్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థినీ సక్కుభాయి




**శివ్వంపేట డిసెంబర్ 30 జనంసాక్షి :** తెలంగాణ మాథెమాటిక్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో మంగళవారం జరిగిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో శివ్వంపేట మండలం గూడూరు గ్రామ పరిధిలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినీ ఆర్. సక్కుభాయి జిల్లా స్థాయి రాణించి మొదటి బహుమతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి లు సక్కుబాయి కీ బహుమతి ని అందజేశారు. ఆ తర్వాత విద్యార్థినీ యొక్క గణిత ఉపాధ్యాయురాలు రాధిక, పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల మండల విద్యా శాఖ అధికారి బుచ్చానాయక్, మండల టీఎంఎఫ్ అధ్యక్షులు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గణిత ఫోరం ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థి కీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. సక్కుబాయి రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## పాడే మోసినా సర్పంచ్




**ఉప్పునుంతల జనం సాక్షి :** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామములో మాడ్గు లా నర్సింహా వయసు 80 సంవత్స రాలు రాత్రి 8 గంటలకు మరణిం చాడు. మంగళ వారం ఉదయం నుండి గ్రామా సర్పంచ్ వంగ సాయి బాబు గౌడ్ కుటుంబానికి ధైర్యం చెబుతూ అక్కడే ఉన్నారు. అంత్య క్రియలో పాల్గొని పాడే మోశారు మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుం టామని కుటుంబానికి భరోసా కల్పించారు. ఆయనతోపాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు మొల్గర గ్రామా ఉప సర్పంచ్ మాడుగులా రమేష్ గ్రామాఅధ్యక్షులు తోళ్ల గెలువయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సాగు, సాగేతర భూములను పరిశీలించిన అదనపు కలెక్టర్‌లు



**న్యాల్ కల్, డిసెంబర్ 30, (జనం సాక్షి) :** జాతీయ ఉత్పాదకమండలి (నిమ్జ్) ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఉన్న సాగు, సాగేతర భూములను జిల్లా అదనపు కలెక్టర్లు పరిశీలించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, న్యామతాబాద్ గ్రామ శివారులో గల పలు నిమ్జ్ భూములను అదనపు కలెక్టర్ లు మాధురి (రెవెన్యూ), విశాలాక్షి (నిమ్జ్), జహీరాబాద్ ఆర్డిఓ దేవుజాలు నేరుగా పరిశీలించారు. గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ పంటపొలాలు సారవంత మైనవని, వివిధ రకాల పంటలు సాగుచేసే భూములను జాతీయ ఉత్పాదక మండలకి కేటాయించడం తగదని కోరుతూ.. కోర్టులో కేసు నమోదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన భూముల్లో.. ఎలాంటి పంటలు సాగు చేస్తున్నారని తెలుసుకునేందుకు నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రభు, ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఆర్ ఐ శ్యామ్ రావు, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**- అందజేసిన వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు**

**చారకొండ,డిసెంబర్ 30(జనంసాక్షి)** మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి వెంకటయ్య ఇటీవల మరణించటంతో విషయం తెలుసుకున్న జూపల్లి భాస్కర్ రావు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భాస్కర్ రావు యువసేన సభ్యుల ద్వారా వారి కుటుంబానికి పదివేల రూపాయలు బిఆర్ఎస్ నాయకులు అప్పల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి సర్పంచ్ అనూష జగపతి,జూపల్లి భాస్కర్ రావు యువసేన సభ్యులు ఎండి సిరాజ్,సత్యం యాదవ్,శివ యాదవ్,చంద్రాయన్ పల్లి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా ముక్కోటి ఏకాదశి



వైకుంఠ ఏకాదశి పర్వదినం.. మల్దకల్ తిమ్మప్ప ఆలయానికి పోటెత్తిన భక్తులు
మల్దకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి
రికార్డు స్థాయిలో లక్షకు పైగా భక్తుల దర్శనం



**మల్దకల్ డిసెంబర్ 30 జనం (జనంసాక్షి)**

మండల కేంద్రంలో ఆదిశిలాక్షేత్రమైన స్వయంభూ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.వేకువ జామునే ఉత్తర ద్వారదర్శనం కోసం భక్తులు బారులుతీరారు. ప్రత్యేక పూజలు,అర్చన, హారతుల అనంతరం స్వామివారు భక్తులను కటాక్షించారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు.ఎన్నడూ లేనివిధంగా ఏడాది ముక్కోటి ఏకాదశి వేడుకలకు సుమారు లక్ష మందికిపైగా మల్దకల్ తిమ్మప్ప స్వామిని సందర్శించడం విశేషం.శ్రీ వెంకటేశ్వర స్వామి మహావిష్ణువు రూపంలో దర్శించుకున్న వేళ వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. భక్తులు వైష్ణవాలయానికి తరలివచ్చారు. వైకుంఠ ఏకాదశి వేళ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.పవిత్ర ధనుర్మాసంలో సూర్యుడు ఉత్తరాయణానికి మారే వైకుంఠ ఏకాదశి రోజున భగవంతుడిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.గోవింద నామస్మరణతో ఆలయం మారుమోగిపోయింది. ఆలయంలో ప్రత్యేక క్యూ లైన్ల ద్వారా స్వామివారి దర్శనానికి అనుమతి ఇవ్వడంతో భక్తులు పెద్ద ఎత్తున తండుపతండాలుగా స్వామి దర్శనానికి తరలివచ్చారు. ఆలయాన్ని పూలతో అందంగా ముస్తాబు చేశారు.సుమారు కిల్లో మీటర్ మేర భక్తుల రద్దీ ఉండటంతో స్వామి వారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది.ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాదరావు మాట్లాడుతూ ఈ రోజున ఆలయాల్లో ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరంపరలు చేకూరతాయని అన్నారు. కార్యక్రమంలో అరవిందరావు, అర్చకులు మధుసూదనాచారి, రవిచారి,రంగనాథ్,చంద్రశేఖర రావు,ఎస్ వి ఎస్ సేవా సభ్యులు అభిలాష్ ఆధ్వర్యంలోభక్తులకు సేవలు అందించారు.విఐపిలు వివిధ రాజకీయ పార్టీ నాయకులు హాజరై వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు.భక్తులకు స్వామివారి దర్శనం కోసం దాదాపు నాలుగు గంటల నుండి సమయం పట్టింది.





## వైభవంగా ముక్కోటి ఏకాదశి వైకుంఠ ద్వార దర్శనం

### దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

### భక్తుల కోసం క్యూ లైన్లు

### తీర్థ ప్రసాదాలు అందజేత

**జడ్చర్ల, డిసెంబర్ 30 (జనంసాక్షి):**





ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా జడ్చర్ల మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వారా దర్శనం ద్వారా దర్శనం చేసుకున్నారు. ఏకాదశిని పురస్కరించుకొని భక్తుల దర్శనార్థం దేవాలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున 3 గంటలకు అభిషేక పూజలు చేసి స్వామి దర్శనం కల్పించారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం, బాదేపల్లి పెద్దగుట్ట శ్రీ రంగనాయక స్వామి దేవాలయం, మండల పరిధిలోని గంగాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం, నెక్కొండ శ్రీ వెంకటేశ్వర ఆలయం, పోలేపల్లి శ్రీ వెంకటేశ్వర దేవాలయాలలో భక్తులు ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామి వార్లను దర్శించుకుని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి రోజు ఉపవాసం ఉంటే కలిగే లాభాలను, భక్తిశ్రద్ధలతో దేవతలను పూజిస్తే వచ్చే శుభ ఫలాలను భక్తులకు వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకున్న నేపథ్యంలో పోలీసులు పలు జాగ్రత్తలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. జడ్చర్ల వెంకటేశ్వర స్వామిని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు దర్శించుకున్నారు.

## వేంకటేశ్వర స్వామి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

– మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి):**

వేంకటేశ్వర స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు అందరు సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ కోదండ రామాయల యంలో ఉత్తర ద్వారం గుండా స్వామి వారిని దర్శించుకొని





ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకి సేవలో భక్తులతో కలిసి పాల్గొని పల్లకి మోశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉంది అన్నారు. ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో రాష్ట్ర జలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీ కోదండ రామాలయం,వెంకటేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు బండ. నరేందర్,కంచి మధుసూదన్,మెదక్ మార్కెట్ మాజీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు ఆర్కె శ్రీనివాస్, వంజరి. జయరాజ్ ,మాయ. మల్లేశం, నాయకులు లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి ,మోహన్ నాయక్,శ్రీను నాయక్ ,రంజిత్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి శోభ**

**పాపన్నపేట, డిసెంబర్ 30 (జనంసాక్షి) :**





వేకువ జాము నుండి ఆలయాల్లో అధ్యాత్మిక సందడి నెలకొంది. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లంపేట హరిహర క్షేత్రంలో కొలువైన శ్రీ సీతారామ చంద్రస్వామి,పాపన్నపేట పాతూరు లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో దేవత మూర్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు శివ శ్రీ శివ శాస్త్రి,విశ్వనాథ శర్మ లు విశేష పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వార పాలక పూజ అనంతరం స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా భక్తులు దర్శించుకున్నారు. ఈసందర్భంగా పాపన్నపేట మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి,మల్లంపేట సర్పంచ్ పుట్టి పద్మ రమేష్,పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్,నాయకులు తదితరులు ఉన్నారు.

**ఆదిశిలా క్షేత్రాన్ని దర్శించుకున్న ఆర్డీవో, డిఎస్పి**

**మల్దకల్ డిసెంబర్ 30 (జనంసాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారము గద్వాల ఆర్డిఓ అలివేలు,తాసిల్దార్ ఝాన్సీరాణి స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ మర్యాదలతో ఆలయ నిర్వహకులు వారికి స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీఐపీలు రాజకీయ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. శివాలయంలో అభిషేకాలు అర్చకులు రవిచారి చేయించారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు వారికి శేష వస్త్రంతో సన్మానించారు. మీరు వెంట తహసిల్దార్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గద్వాల్ డిఎస్పి మొగిలయ్య కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు.



## అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు : స్థానిక ఎస్సై కే. రాణి

**వీపనగండ్ల, డిసెంబర్ 30 (జనం సాక్షి)**




నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మండల పరిధిలోని ప్రజలు నియమ నిబంధనల మేరకు సంబరాలు చేసుకోవాలని అన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకొని శిక్షిస్తామని అన్నారు. కొత్త సంవత్సర వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా నిర్వహించుకోవాలని అన్నారు.

## ప్రమాదవ శాత్తు రెండు నివాస పూరి గుడిసెలు దగ్ధం



**చిన్న శంకరంపేట డిసెంబర్ 30 (జనం సాక్షి)**
మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో రెండు నివాస పూరి గుడిసెలు అగ్ని ప్రమాదానికి మంగళవారం గురయ్యాయి. చింతకింది నర్సమ్మ కు చెందిన నివాస గుడిసెఈ ప్రమాదంలో లక్ష రూపాయల నగదు, 2 క్వింటాళ్ల బియ్యం, వస్త్రాలు, నిత్యావసర సరుకులు అన్నీ కోల్పోయారు. అలాగే చింతకింది శంకర్ కు చెందిన నివాస పురి గుడిసె ప్రమాదంలో రెండు లక్షల యాభై వేల రూపాయల నగదు, 5 తులాల బంగారం, 80 తులాల వెండితో పాటు వస్త్రాలు, నిత్యావసర సరుకులు పూర్తిగా కోల్పోయారు. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఈ రెండు కుటుంబాలను ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని స్థానిక సర్పంచ్ మల్లేశం మాజీ ఎంపీటీసీ కర్రోల్ల నాగరాజు మాట్లాడుతూ డిమాండ్ చేశారు

## శాంతి భద్రతలకు సహకరించాలి

**– అలంపూర్ నూతన ఎస్ఐగా రామకృష్ణ**

**మానవపాడు, డిసెంబర్ 30 (జనం సాక్షి)**



అలంపూర్ సబ్ ఇన్స్పెక్టర్‌గా మంగళవారం రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మండల పరిధిలో శాంతియుత వాతావరణం నెలకొనేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను సంప్రదిం చవచ్చునని అలంపూర్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. త్రిబుల్ రైడింగ్ చేస్తే అధికారుల సూచన మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గతంలో విధులు నిర్వహించిన ఎస్సై వెంకటస్వామి గద్వాల విఆర్ కు బదిలీ అయ్యారు.

## హెడ్ కానిస్టేబుల్ నరేందర్ మృతి బాధాకరం : సీఐ

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 30 :** చేర్యాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ నరేందర్ మరణించడంతో మంగళవారం రోజు చేర్యాల సర్కిల్ పోలీస్ స్టేషన్ లో అతని చిత్రపటానికి చేర్యాల శ్రీను ఆధ్వర్యంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ నరేందర్ మరణించడం అత్యంత బాధాకరమని, సీనియర్ ఆఫీసర్ గా అనేక విషయాలలో అతని సూచనలు,సలహాలు ఉపయోగపడ్డాయని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఎస్సై నవీన్, కొమురవెల్లి, మద్దూరు ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# డ్రైవర్లూ మీరు కూడా యూనిఫాం లేని పోలీసులే

**– హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐడి శ్రీనివాస్**



**హుస్నాబాద్ డిసెంబర్ 30 జనం సాక్షి:** డ్రైవర్లూ మీరు కూడా యూనిఫాం లేని పోలీసులే అని హుస్నాబాద్ ట్రాఫిక్ ఎస్ఐ డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్లో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై స్థానిక ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డితో కలిసి అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులు, వ్యాన్లు, కార్లు, ఆటోలు నడిపే డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహణ దారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, బందనలు ఉల్లంగించే వారు ఎంతటివారైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. హుస్నాబాద్లో ఇక నుండి 24 గంటలు ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహించనున్నారని, డ్రైవర్లు సైతం 24గంటలు రోడ్లపైనే ఉంటారు కాబట్టి అనుమానస్పద స్థితిలో ఎవరు కనబడినా వారి వాహణాలలో ప్రయాణం చేసినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతే కాకుండా ప్రతీ డ్రైవర్ యూనిఫాం దరించాలని, రాంగ్ సైడ్ పార్కింగ్ చేయకూడదని, వాహణదారులు రాష్ డ్రైవింగ్ చేసినా, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడ దన్నారు. ఒక వేళ మైనర్లకు వాహణాలు ఇస్తే వాంచనీయ సంఘటన జరిగితే వాహణదారులతో పాటు వారి తల్లితండ్రులకు శిక్షపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది దూద్యనాయక్, మొగిలినియక్, రాంప్రసాద్లో పాటు తదితరులు ఉన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో క్రీడాకారుని రేవతికి ఘన సన్మానం



**వీపనగండ్ల, డిసెంబర్ 30 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన గొర్ల కాపరి గుజ్జ చంద్రయ్య, లింగమ్మ దంపతుల కుమార్తె గుజ్జ రేవతి సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 19 ఫుట్ బాల్ విభాగం లో ఉమ్మడి మహబూబునగర్ జిల్లా జట్టు తరుపున ప్రాతినిధ్యం వహించి, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి, ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి టోర్నమెంట్ లో పాల్గొని తెలంగాణ జట్టుకు ఎంపికైన సందర్భంగా సిపిఎం బొల్లారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా క్రీడాకారుని రేవతిని ఉద్దేశించి మాట్లాడుతూ . 2026 జనవరి 23 నుండి 28 వరకు మణిపూర్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి అండర్ 19 బాలికల ఫుట్ బాల్ టోర్నమెంట్లో తెలంగాణ జట్టులో తన ప్రతిభను ఉండాలని అన్నారు. గతంలో నిజామాబాద్, మహబూబునగర్, మంచిర్యాల, సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో ఖేలో ఇండియా టోర్నమెంట్లో పాల్గొన్ని ఉత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే మహిళా జూనియర్ కళాశాల కల్వకుర్తి లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారిణి గుజ్జ రేవతి ని బొల్లారం గ్రామ సిపిఎం పార్టీ కన్వీనర్ బాల గౌడ్, మండల నాయకులు వి. కృష్ణయ్య శాలువ తో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు నాగరాజు, సిపిఎం పార్టీ సభ్యులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలో ఏకలవ్య విద్యార్థికి బహుమతి

**వెల్దండ డిసెంబర్ 30 (జనంసాక్షి) :**
వెల్దండ మండలం గుండాల గ్రామం లో గల ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థి ఎం. వెంకటేష్ రాష్ట్రస్థాయి మిమిక్రీలో ద్వితీయ బహుమతి తో పాటు రూ. 7500 నగదు బహుమతిని గెలుచుకున్నాడు. సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం , హైదరాబాద్ నందు డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ గారి జయంతి సందర్భంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి మిమిక్రీ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గురుకులాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గుండాల గ్రామంలో గల కల్వకుర్తి ఏకలవ్య స్కూల్ విద్యార్థి వెంకటేష్ కు ద్వితీయ బహుమతి రావడంతో ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయ ఉపకులపతి వి. నిత్యానందరావు, రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు రమణాచారి, రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి, ప్రముఖ మిమిక్రీ కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్ గారి సతీమణి శోభా వేణుమాధవ్, సినీ నటుడు శివారెడ్డిలు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ ను ఏకలవ్య స్కూల్ కల్వకుర్తి ప్రిన్సిపల్ సుమన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ కోడం భాస్కర్, ఉపాధ్యాయులు రీనా పాంచల్ విద్యార్థులు అభినందించారు.

## అవగాహన అప్రమత్తతే, ఇంటి భద్రతకు,సమాజ రక్షణకు నాంది

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 30 (జనం సాక్షి)**



జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, పోలీస్ కళాబృందం గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, సీసీ కెమెరాల ప్రాధాన్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించింది. కళాబృందం సభ్యులు డయల్ 100 సేవల వినియోగం,బ్లూ కోల్ట్స్ స్పందన,హెల్మెట్ వినియోగం,మైనర్ రైడింగ్ ప్రమాదాలు, సైబర్ మోసాలకు గురైతే 1930 కాల్ చేయాల్సిన అవసరం వంటి విషయాలు వివరించారు. బ్యాంకులు ఎప్పుడూ ఓటీపీ అడగవని ప్రజలకు స్పష్టం చేశారు.డ్రగ్స్ బారిన పడకుండా యువత జాగ్రత్తగా ఉండాలని,ఎక్కడైనా డ్రగ్స్ సరఫరా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గద్వాల రూరల్ ఎ.ఎస్సై రఘునాథం,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వింగ్ ఎస్ఐ కేశవరావు, కళాబృందం సభ్యులు రాధమ్మ,రామాంజనేయులు,షీ టీమ్ కానిస్టేబుల్ యశ్వంత్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కొంతాన్ పల్లి, గుండ్లపల్లి, పోతులభోగూడ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**– డిపో మేనేజర్‌కు వినతి**

**శివ్వంపేట డిసెంబర్ 30 జనంసాక్షి:**
శివ్వంపేట మండల పరిధిలోని కొంతాన్ పల్లి, గుండ్లపల్లి, పోతులభోగూడ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ, శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, సర్పంచ్ చింతల విజయ వెంకట్ రాంరెడ్డి మంగళవారం మెదక్ డిపో



మేనేజర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమయంలో వారి వెంట పాంబండ సర్పంచ్ సమత వేణుగోపాల్ రెడ్డి, పోతులబోగూడ ఉప సర్పంచ్ ప్రవీణ్, నాయకులు భిక్షపతి అలాగే నాయకులు తదితరులు ఉన్నారు.

# నడిగడ్డ అక్రమ సంపదలో నీకెంతా నాకెంతా

నీరెత్తినట్లు వ్యవహారం చూస్తుంటే ఇందులో మీకు ఇంత మాకింత అనే సిద్ధాంతం బయటపడుతుంది.నడిగడ్డలో ఉన్నటువంటి ఖనిజ సంపదలు జాతీయ సంపదను కొల్లగొట్టి కోట్లు సంపాదించుకో వాలని అత్యాశ చూస్తుంటే హౌరా అని అనిపిస్తుంది. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, జాతీయ సంపదపై దృష్టి సారించి అక్రమార్కులకు అడ్డుకట్ట వేయకపోతే ఈ ప్రాంతంలో భావి తరాలకు ఏమి మిగలదని తెలిసినా రోజుకు 24 గంటలు సమయం అయితే వీరి పని మాత్రం 48 గంటలు ఖనిజ సంపదను అక్రమంగా కొన సాగుతుంది. ప్రజా సంఘాల ఆవేదన అరణ్య రోధన అయింది.తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ముందు తెలంగాణ ప్రజానీకం ప్రాంతమోడు మోసం చేస్తే పాతరేయాలి అని ప్రాంథె తరుడు మోసం చేస్తే పారగోట్టాలనేటువంటి నినాదాన్ని తక్షణమే ప్రజాప్రతినిధులు అధికారులు అమలు చేయాలని ఈ నడిగడ్డ ప్రాంతంపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# భూములు పోతే మా బ్రతుకులు ఆవిరవుతాయి

రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయమే ప్రాణాధారంగా బ్రతుకుతున్న తమకు భూమి పోతే కూలీ పనులే దిక్కవుతాయని, తమను సొంత ఊర్ల నుంచే వెళ్లగొట్టే ప్రయత్నం మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లకుండా, ప్రస్తుతమున్న ప్రాజెక్టులనే పూర్తి చేసి నీరందించాలని, కొత్త రిజర్వాయర్ ప్రతిపాదనను వెంటనే విరమించుకో వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ రిజర్వాయర్ వల్ల నష్టపోయే గ్రామాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకతీతం గా ఏకమై ఈ పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించారు. “భూమి మా ప్రాణం – దాన్ని వదులుకోం” అనే నినాదంతో ధర్నా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతామన్నారు.

## పెండింగ్ బిల్లుల విడుదలలో జాప్యం

ఉద్యోగులు తీవ్ర అసంతృ ప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల రేపటితో ముగుస్తున్న నేపథ్యంలో, నేడు లేదా రేపు ఉద్యోగ సంఘాల నాయకులు ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వెంటనే డిసెంబర్ నెల బిల్లులను విడుదల చేయించాలని కోరనున్నట్లు తెలిపారు. ప్రభు త్వం స్పందించి హామీమేరకు నిధులు విడుదల చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో యూరియా కొరత లేదు

ఆందోళన పడవద్దు అన్నారు. జిల్లాలో ఇప్పటిదాకా 5816 మెట్రిక్ టన్నుల యూరియా అందించగా, ఇంకా 8124 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. పిఎసిఎస్ కేంద్రాలతో పాటు అగ్రోస్ రైతు సేవా కేంద్రా ల్లోనూ యూరియా అందుబాటులో ఉందన్నారు. గద్వాల మండల పిఎసిఎస్ కేంద్రం వద్ద రైతులు ఎక్కువగా లైన్ లో ఉంటుండడంతో పాత బస్టాండు,మార్కెట్ యార్డులో ఉన్న అగ్రోస్ కేంద్రాల వద్ద కూడా యూరియా తీసుకోవచ్చు అన్నారు. రైతులు యూరియా తీసుకునేందుకు వచ్చేటప్పుడు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకొని రావాలన్నారు. యూరియా కొనుగోలులో ఎలాంటి సమస్యలు ఎదురైనా రైతులు సంబంధిత మండల వ్యవసాయాధికారులను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రతిభా వంతులైన విద్యార్థులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు కాన్సెప్ట్ నేర్చుకోవటంలో సహకరించాలని, విద్యార్థులు అందరూ 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ, జిల్లా ఏ సి జి ఈ కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి , సమగ్ర శిక్ష అధికారులు నవీన్, రాజు, మెదక్ మండల విద్యాధికారి శంకర్ , హవేలీ ఘనపూర్ మండల విద్యాధికారి మధు మోహన్ ,టీఎంఫ్ జిల్లా అధ్యక్షులు కొండల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, కోశాధికారి నాగరాజు, ఉపాధ్యక్షులు బాలరాజు, నరసింహ రెడ్డి పాల్గొన్నారు.




## హరిని క్లినిక్ మెడికల్ జనరల్ స్టోర్ ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి




**మహమ్మదాబాద్ డిసెంబర్ 30 జనంసాక్షి :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని దేశాపల్లి గేట్లో నూతనంగా ప్రారంభమైన హరిని క్లినిక్. అండ్ మెడికల్ జనరల్ స్టోర్‌ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి. డాక్టర్ రఘునాథరెడ్డి. కే వెంకటేష్ మాజీ సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కోటకొండ గోపాల్.కిరణ్ కుమార్ రెడ్డి.తిరుమల్ రెడ్డి.అన్న రెడ్డి పల్లి మాజీ సర్పంచ్ సూర్య నాయక్.గోపాల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించాలి



**డిసెంబర్ 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**
**డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌ల వినియోగంపై కఠిన చర్యలు**

**హుస్నాబాద్ డిసెంబర్ 30 జనం సాక్షి:** సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. నూతన సంవత్సరం వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలను జరుపుకోవాలని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 31వ తేదీన ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టనున్నట్లు ఎస్సై తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలైనా సరే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని సూచించారు.

### ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి : ఊర్కొండ ఎస్సై




**ఊర్కొండ డిసెంబర్ 30, (జనం సాక్షి):** మండల ప్రజలకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎస్సై కృష్ణదేవ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కొన్ని సూచనలు చేశారు. డిసెంబర్ 31 న్యూ ఇయర్ మండల వ్యాప్తంగా డీ జే లు నిషేధం నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని , మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని వేగంగా నడుపుతే కేసులు నమోదు చేస్తామని జైలు శిక్ష విధించబడుననీ , ఇండ్లు , ప్రైవేట్ ఆస్తులపై వీధిదీపాలపై రాళ్లు వేయడం అద్దాలు పగలగొట్టడం మహిళలపై ఇబ్బంది పెట్టిన అసభ్యంగా ప్రవర్తించిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని , బైక్ రేసింగ్ త్రిబుల్ రైడింగ్ నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంగించినట్టుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే 100 నెంబర్కు సమాచారం ఇవ్వాలని తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు, నూతన సంవత్సర వేడుకలు కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# తండ్రిపై కత్తితో దాడి కేసులో కుమారుడికి 7 సంవత్సరాల జైలు శిక్ష

**- జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి):** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట గ్రామానికి చెందిన దశరథ్ అనే వ్యక్తికి నలుగురు సంతానం ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమారుడు నాగరాజుకు సుమారు 17 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. అయితే అతని వేధింపులు భరించలేక వివాహమైన రెండేళ్లకే భార్య తన కుమారుడిని తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం 8 సంవత్సరాల తరువాత రెండవ వివాహం చేసుకోగా, ఆ భార్య కూడా వేధింపులు తట్టుకోలేక వారం రోజుల్లోనే పుట్టింటికి వెళ్లిపోయింది. ఆ తరువాత నాగరాజు నర్సాపూర్‌లో గది అద్దెకు తీసుకొని టైలరింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తండ్రికి ఉన్న 3 ఎకరాల వ్యవసాయ భూమిని తనకు పంచాలని తల్లిదండ్రులతో తరచూ గొడవపడేవాడు. చిన్న కుమారుడు శేఖర్ వివాహం అయిన తరువాత ఆస్తి పంచుతామని తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో చెప్పినప్పటికీ, నాగరాజు వినకుండా ఆస్తి పంపకాల విషయమై పలుమార్లు గొడవలకు దిగాడు. ఈ నేపథ్యంలో ఒక రోజు తల్లి స్వరూప కుమార్తె ఇంటికి వెళ్లిన సమయంలో నాగరాజు వచ్చి తన తండ్రి దశరథ్‌తో తీవ్రంగా గొడవపడి కత్తితో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన దశరథ్‌ను గ్రామస్థులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ లింగం కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి సాక్ష్యాలను సేకరించారు. అనంతరం ప్రస్తుత దర్యాప్తు అధికారి రంజిత్ రెడ్డి కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి సుభావల్లి గారు నిందితుడు నాగరాజుకు 7 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేషం, లైసోనింగ్ ఆఫీసర్ ఎస్సై విట్టల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ హరిబాబు ఈ కేసులో సహకరించారు. శిక్ష పడడం లో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్




**హుస్నాబాద్ డిసెంబర్ 30 జనం సాక్షి:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎబివిపి హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల పోస్టర్లను స్థానిక మోడల్ జూనియర్ కళాశాల వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ మాట్లాడుతూ జనవరి 3,4,5 తేదీలలో శంషాబాద్ లో జరిగే ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలని విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి ప్రతినిధులు, మూడు రోజుల మహాసభల కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర స్థితి గతులు, సంక్షేమ హాస్టల్ల పరిస్థితులు, విద్యారంగ సమస్యలు ఇలా అనేక అంశాలపై చర్చిస్తూ తీర్మానం చేయడంతో పాటు రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలుకై కృషి చేస్తున్నామని అన్నారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులతో రాబోవు సంవత్సరపు కార్యక్రమాల గురించి తీర్మానాలు ప్రవేశపెట్టడం ఆమోదించడం లాంటి చర్చలు చేయడం జరుగుతుందని అన్నారు ఈ యొక్క రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అంజి.మరియు కళశాల కార్యదర్శి నిఖిల్.వర్షిత్,సుమంత్ సూచిత్ర,దీపిక,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.